"జ్యోతి'లో ' యనిభాస్కరుడి'గాపిలవబడ్డ ముళ్ళపూడి వెంకటరమణగారిచే ఓ కథ రాయి పాఠకులకు కానుకగా అందించుదామన్న మా ప్రయత్నం ఫలించలేదు. తే తప్పకుండా ఆయన కథను ప్రచురించి పాఠకులకు అందించాలన్న రికతో ప్రచురితమైన కథనైనా ఒకదానిని ప్రచురించుకునే అనుమతిని కో ప్పుడు అంగీకరించి సహకరించారు రచయిత. ఈ రచయిత కథలనుంచి కులకు జ్యోతి కానుకగా సమర్పించేందుకు యీ "కానుక' ను చిన కానుకేముంటుంది గనుక.'"



# కానుక

పొద్దు వాటారినప్పటినుంచి మర్రిచెట్ల లోంచి ఊడలు ఊడలుగా దిగకారుతున్న చీకటి, చెలమైచెరువై చెలరేగిన యమునై సముద్రమై భూమినంతా ముంచివేసింది. ఆకాశమెత్తున ముంచేసింది. రాధ కంటి కాటుకలా కృష్ణుడువంటి నల్లపులా నందుడియింటి చల్లలా చిక్కబడింది.

చెట్టుకింద చీకటి మధ్య చితుకుల మంటలు కృష్ణుని మీద ఎర్ర పట్టు కండువాలా కదలాడుతున్నాయి. చీకటి చిక్కదనాన్ని చక్కదనాన్ని వెలుగెత్తి చాటుతున్నాయి. మంటలో ఊచ కాలుస్తున్న పన్న ముఖంమీద—అతని పక్కన ల్లాచెదురుగా పడివున్న వేణువులమీద ంచెంఅవతలగా బొత్తికట్టివున్న వెదుళ్ల ద వెలుగు నీడల భాషతో కావ్యాలు స్తున్నాయి.

ఇంక మూడు ఝాములుపోతే సప్తమి వారుతుంది. కృష్ణుడు పుట్టినరోజు స్తుంది. పాతిక పండగల నాడు పన్న ఆరంభించిన వేణు నిర్మాణం కా తెమలలేదు. రేపటికైనా సాధించి వేణువును ఆయనకు సమర్పిం . రేపివ్వలేకపోతే ఇంక ఈ జన్మ కివ్వలేడు.... వేళయిపోయింది.

"నాయనా, బువ్వ దినవే" అన్నాడు చిన్న గోపన్న వచ్చి. గోపన్న కీమాట వినపడలేదు.

అతని హృదయం బృందావనిలో ఉంది. అక్కడకు కృష్ణుడు వస్తాడు. వచ్చేవేళ యింది. అప్పుడే గోపికల అందెల రవళి వినిపిస్తోంది. గాజుల గలగలలు, నవ్వుల కిలకిలలు వినిపిస్తున్నాయి. ఇవతల పెదురు పొదలు సన్నగా ఈలవేస్తున్నాయి. ఈ ఉపశ్రుతులన్నిటినీ కలుపుకుని కొద్ది క్షణాలలో మోహన మురళీ రవళి వినవస్తుంది.

"ఎంత ఖర్చుపెట్టి భగవంతుని సేవించామన్నది కాదు ముఖ్యం. ఎంత హృదయపూర్వకంగా సేవించామన్నది ప్రధానం. తన ఇష్ట దైవానికి రుచి తక్కువ ఫలాలు ఎక్కడ సమర్పించేస్తానో అనే భయంతో ఎంగిలిచేసిన ఫలాలు ఫలహారంగా పెట్టిన శబరి ఆతిధ్యాన్ని ఆనందంగా స్వీకరించలేదా రాముడు? మనసు నిలకడలేకుండా చేసే పూజకు ఫలితమే ఉండదు. భగవంతునిపై పూర్తి నమ్మకముంచి సమర్పించిన కానుకే నిజమైన కానుక."

ముళ్ళపూడి వెంకటరమణ

మురళి సిద్ధంకాగానే శ్రుతి చూశాడు. గుండె బద్దలయినంత పనయింది. అది శ్రుతి శుద్ధంగా లేదు. పైగా జీర, రెండు మూడు వేణువులు పలికినట్లుంది. కృష్ణుడు ఊదుతాడన్న ఆనందంలో దానికి ఒళ్ళు పులకరించిందా?....

గోపన్న అది పడేసి మరోటి చేశాడు. అదీ అంతే.

మర్నాడు వెదురు చాలా తెప్పించాడు. పది పన్నెండు చేశాడు. ఒక్కొక్కటీ ఊది చూడటం, నచ్చక పారవెయ్యడం.

'నీకు వేణువు ఇవ్వందే నా ముఖం చూపను కృష్ణయ్యా' అనుకున్నాడు. నాటి నుంచి ఇదే పని పెట్టుకున్నాడు. సాయం కాలం బృందావనివేపు వెళ్ళి వేణుగానం వినటం, ఉదయాస్తమానం కొత్త వేణువులు చెయ్యడం.

ఊళ్ళోవాళ్ళంతా ఇది వింతగా చెప్పుకున్నారు. కొత్తలో మెచ్చుకున్నారు. తర 'త ఆ సంగీతం పిచ్చి వదిలిందనుకుంటే ాళ్ళి ఈ పిల్లంగోవి పిచ్చి పట్టింది గావాల ని నవ్వుకున్నారు. తరవాత నవ్వారు.

గోపన్న పనికిరావని పడేసిన వంద ాది వేణువులను కొత్తలో గొల్లపిల్లలు సుకుపోయేవారు. తరువాత అతనికి యం వేసింది– వాటిలోపేదన్నా కృష్ణయ్య గ్గరకు పోతుందేమోనని. అందుకని సిన వేణువులన్నీ పాకలో అటకమీద దేసేవాడు.

యమున ఒడ్డున గోపన్న పాక, ాక పక్కన పందిరికింద వెదుళ్లు. చెట్టు ంద కొలిమిచూసి ఊళ్లో జనం హేళన శారు– 'గోపన్నా! ఏకంగా పెద్ద కలప కాణం పెట్టరాదూ?.... వ్యాపారం చేసి ట్టూ వుంటుందీ' అని.

గోపన్నకి నవ్వానికి నవకోడానికీ ాడా తీరికా, కోరికా, ఓపికా లేవు.

పాతికేళ్లు గడచిపోయాయి. కృష్ణయ్య పెద్దవాడయ్యాకు బృందావనికి రావడం లేదు. పట్నవాసం మనిషైపోయాడు. రా కీయాల్లో తిరుగుతున్నాడు. అయినా కృ ష్టాష్టమి వెళ్లిన ప్రతి నవమి నాడు గో పన్న కొత్త ఉత్సాహంతో కొత్తవేణువు ఆ ంభిస్తూ, 'పైసారి పుట్టినరోజుకేనా ప ాలి' అనుకొనేవాడు. పుట్టినరోజు వ ్చది– వెళ్లేది. వేణువుమాత్రం కుదిరేది కా ు. ఏమిటో ఆ జీర– ఎవరో వెక్కి రి ్తున్నట్టు.... ఏదో శాపం ఉన్నట్టు....

* * *

'నాయనా బువ్వదినవే....' అన్నాడు చిన్న గోపన్న.

తండ్రి వాడివంక చూశాడు. జాలి ే ంది. తల్లిలేని బిడ్డ. తండ్రి వుండీ లేని ి ్డ. ఆ వయసుకి వాడే రోజూ ఇంత గం జి కా చి పెడుతున్నాడు. వాడి ఉప్పటా ముచ్చటా వాడే చూసుకుంటు న్ ాడు. అదీ మంచిదే అయింది.


With

best Compli ents

from :

S IR ENGINEERING COMPANY

141, Ra trapathi Road, SECUNDERABAD A. P.

Grams : 'TRISTAR'

Phone : 75134

DISTRIBUTORS/DEALERS/STOCKISTS

For

'ENGLISH ELECTRIC SWITCH GEAR'

'ESCORTS HEATING ELEMENTS'

'EASUN CIRCUIT BREAKERS'

'M-SEAL CABLE JOINTS'

IN

ANDHRA PRADESH

